# ప్రజాజ్యోతి

నల్లగొండ-సూర్యాపేట యాదాద్రి భువనగిరి

బుధవారం । 17 । జూలై । 2024

పేజీలు: 8


## కలెక్టర్‌ని కలిసిన కుంభం సతీష్ గౌడ్



తిరుమలగిరి జూలై 16 (ప్రజాజ్యోతి) : సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజ నందన్ లాల్ పవర్ ను ఈరోజు డాక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన యూత్ కాంగ్రెస్ నాయకుడు కుంభం సతీష్ గౌడ్

## 5వ రోజూ కొనసాగుతున్న

# స్వచ్ఛ మిర్యాలగూడ కార్యక్రమం

### దగ్గరుండి పనులు పర్యవేక్షించిన ఎమ్మెల్యే





మిర్యాలగూడ, జులై 16,( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడను పరిశుభ్రమైన సుందర పట్టణంగా తీర్చిదిద్దేందుకు స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్ ) ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ మిర్యాలగూడ కార్యక్రమం ఐదవ రోజు మంగళవారం కొనసాగింది. పట్టణంలోని వినోబానగర్, కలాలవాడ, శాంతినగర్ తదితర ప్రాంతాలలో మురికి కాలువల పరిశుభ్రం, చెత్తను ఏరివేయటం కార్యక్రమాలు నిర్వహించారు. ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ వాడవాడలో కలయ తిరుగుతూ, పరిశుద్ధ కార్మికులతో కలిసి, మురికి కాలువల శుభ్రం చేస్తూ, అల్పాహారాలు,భోజనాలు చేస్తూ అడుగడుగున వారిని ఉత్సాహపరుస్తూ వార్డులను పరిశుభ్రం చేశారు. గత నాలుగు రోజులుగా ఎంతో ఓర్పుతో పరిశుద్ధ కార్యక్రమాన్ని నిర్వహించిన కార్మికులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజల కూడా తమ వంతు విధిగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం కోసం తోడ్పడాలని కోరారు. మున్సిపల్ కార్మికులు ఇదే స్ఫూర్తితో తమ విధులు నిర్వహించాలని కోరారు. వినోబా నగర్ వార్డ్ ఇంచార్జ్ కోడి రెక్క ఇంద్ర కుమార్ మాట్లాడుతూ గత పది ఏళ్లుగా తమ వార్డులో మురుగునీరు చెత్తాచెదారంతో కంపు కొడుతూ ఉండేదని, ఎమ్మెల్యే బిఎల్ఆర్ ప్రత్యేక చొరవ చూపడంతో వార్డ్ అంతా పరిశుభ్రమైందని అన్నారు. ఇంత మంచి కార్యక్రమాన్ని పార్టీలకతీతంగా చేపట్టిన ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి,నూకల వేణుగోపాల్ రెడ్డి,వార్డు కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి,గంధం రామకృష్ణ, రుణాల్ రెడ్డి,రవి నాయక్,కొర్ర నాగు నాయక్,కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

మీ సేవ
సులభంగా, వేగంగా

## ఊరూరా మీసేవ కేంద్రాలు

మహిళ స్వయం సహాయక సంఘాలకు మంజూరు

గుట్టుగా సాగుతున్న ఎంపిక

మహిళ సంఘాల సభ్యులతో తీర్మానించని వైనం

మండలంలో మొదటి విడతగా మూడు గ్రామాల ఎంపిక

2

## హసన్ హుస్సేన్ బలిదానానికి ప్రతీక

# మొహర్రం

### మున్సిపల్,చైర్మన్ పోతం శెట్టి వెంకటేష్వర్లు



2

## సమిష్టి కృషితోనే కెఆర్ఆర్ డిగ్రీ కళాశాలకు స్వయంప్రతి హోదా

4



# హసన్ హుస్సేన్ బలిదానానికి ప్రతీక మొహర్రం

**ముస్సిపల్,చైర్మన్ పోతం శెట్టి వెంకటేష్వర్లు**



భువనగిరి,జులై 16 (ప్రజాజ్యోతి): భువనగిరి పట్టణంలోని బంజారాహిల్స్ లో బార్గాహె, రజా,అశు రా□నాలో ముతవల్లి మీర్,లాయఖ్ అలీ,రజ్వి ఆధ్వర్యంలో,నెలకొల్ప బడిన ఇమామె,హుస్సేన్,హజరత్ అబ్బాస్,పీర్లకు పూల సేరా దట్టీలు,సమర్పించిన భువనగిరి,మున్సిపాలిటీ చైర్మన్,పోతంశెట్టి వెంకటేష్వర్లు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు నేషనల్ హ్యూమన్ రైట్స్ స్టేట్ పి,ఆర్,ఓ,సయ్యద ఇశ్రత్ జహాన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్మన్

మాట్లాడుతూ మొహమ్మద్ ప్రవక్త,మనవళ్ళు కర్బ ల మైదానం లో హసన్, అలైసలాం,హుస్సేన్ అలై, సలాం నమాజ్ చేస్తుండగా, యజీదులు,హత మార్చారణి, వారితో పాటు నెలలు,కూడా నిండని,పసి బిడ్డలను సైతం. యజీద్ లు హతమార్చరని అన్నారు.హసన్,హుస్సేన్ మృతి ని స్మరిస్తూ,వారి బలిదానానికి ప్రతీకగా,శియా ముస్లిం లు నోహ లను,పఠిస్తు మాతం ప్రదర్శన నిర్వహిస్తారని అన్నారు.అలాగే ముస్లిం లు అందరు,కూడా ఇస్లాం వైపు ధర్మం వైపు నడవాలని సూచించారు.

# మధ్యాహ్నం భోజన కార్మికుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి

మునగాల జూలై 16 (ప్రజా జ్యోతి):– మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని, గుడ్లను ప్రభుత్వమే పాఠశాలలకు పంపిణీ చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మంగళవారం మధ్యాహ్న భోజన కార్మికుల సమావేశంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ లో ఉన్న బిల్లులు రాక నెలల తరబడి అప్పులు చేసి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వంట వండి పెడుతున్నారని, ప్రభుత్వానికి ఎదురు పెట్టుబడి పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెచ్చిన అప్పుల వడ్డీలుకట్టలేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారంలో మూడుసార్లు గుడ్లను పెడుతున్నారని, మార్కెట్ లో గుడ్డు ధర ఏడు రూపాయలు ఉండగా ప్రభుత్వం ఇచ్చే రేటు గుడ్డుకు సరిపోవటం లేదని, అదనపు భారం కార్మికుల పైన పడుతుందని ఆయన అన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు ఏ విధంగానైతే గుడ్లను ప్రభుత్వమే సరపర చేస్తుందో అదే విధంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు గుడ్లను సరఫరా చేయాలని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా విద్యార్థులకు మెనూ ఛార్జీలు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు కిన్నెర సరోజన, ఎల్.స్వప్న, జి .ధనమ్మ, మనీ, రంగమ్మ,అరుణ, సరోజిన, కోటమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ఊరురా మీసేవ కేంద్రాలు

**మహిళ స్వయం సహాయక సంఘాలకు మంజూరు:**
**గుట్టుగా సాగుతున్న ఎంపిక:**
**మహిళ సంఘాల సభ్యులతో తీర్మానించని వైనం:**
**మండలంలో మొదటి విడతగా మూడు గ్రామాల ఎంపిక:**

తిరుమలగిరి జూలై 16 (ప్రజా జ్యోతి) : ఆన్లైన్ ద్వారా ప్రభుత్వ ప్రైవేటుకు చెందిన వందలాది మందికి సేవలు అందిస్తున్న మీసేవ కేంద్రాలను ఊరూరా ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన విషయం విధితమే అందుగ్గాను తిరుమలగిరి మండల కేంద్రం నుండి మూడు గ్రామాలను మొదటి విత్తగా తొండ జలాల్పురం వెరిశాల గ్రామాలను ఎంపిక చేయడం జరిగింది దీనికి సంబంధించిన అప్లికేషన్లను సంబంధిత అధికారులు గ్రామాలలోని మహిళా సంఘాల లీడర్లు సభ్యులతో చర్చించకుండా కనీసం వారికి ఇలాంటి పథకం ఒకటి ఉందనే విషయం కూడా వారికి తెలియకుండా రాష్ట్ర ప్రభుత్వం మహిళా స్వయం సహాయ సంఘాలకు మంజూరు చేసిన మీసేవ కేంద్రాలను గుట్టుగా ఎంపిక చేయడం చర్చనీయాంశం అయింది. ప్రభుత్వం గ్రామైక్య సంఘాల (విలేజ్ ఆర్గనైజేషన్) పేరిట మహిళా శక్తి మీసేవ కేంద్రాలను (ఎమ్మెస్ ఎమ్మెస్వి) రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తుంది మీసేవ కేంద్ర ఏర్పాటుకు రెండు లక్షల 50 వేల రుణాన్ని స్త్రీ నిధి ద్వారా పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంజూరు చేస్తుంది కానీ తిరుమలగిరి మండల కేంద్రంలో అధికారులు మొదటి విడతగా ఎంపికైన మూడు గ్రామాలలోని మహిళా సంఘాల లీడర్లతో సభ్యులతో ఎటువంటి చర్చ చేయకుండానే వారి నుండి తీర్మానం లేకుండానే వారికి నచ్చిన వారిని రాజకీయంగా ఉన్నవారికి మాత్రమే గుట్టుగా ఎంపిక చేయడం గమనార్హం ఇకనైనా సంబంధిత అధికారులు ఎంపికైన మూడు గ్రామాలలో ని మహిళా సంఘాలతో చర్చించి తీర్మానం చేసుకొని నిజమైన లబ్ధిదారున్ని ఎంపిక చేయాలని తిరుమలగిరి మండల మహిళా సంఘాల సభ్యులు వాపోతున్నారు

# ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు ఆర్థిక ప్రయోజనం

**కోదాడ డివిజన్ ఉద్యానవనాధికారి రవి నాయక్**



మునగాల జులై 16 (ప్రజా జ్యోతి): ఆయిల్ ఫామ్ చెట్లు సాగు చేసి రైతులు ఆర్థికంగా అభ్యున్నతి సాధించాలని, ప్రస్తుత మార్కెట్లో ఆయిల్ ఫామ్ సాగుకు బాగా డిమాండ్ ఉందని కోదాడ డివిజన్ ఉద్యానవనాధికారి రవి నాయక్ అన్నారు. మునగాల మండలం ఆకుపాముల గ్రామంలో ఏర్పాటుచేసిన మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రవి నాయక్ ఆయిల్ ఫామ్ మొక్కలను నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటిన నాలుగో సంవత్సరం నుండి దిగుబడి ప్రారంభమవుతుందని ఆయన అన్నారు. అదనపు ఆదాయాన్ని పొందేందుకు అంతర పంటలుగా కూరగాయలు బంతి మిర్చి కందులు పత్తి పెసర వేరుశనగ లాంటి పంటలను కూడా వేసుకోవచ్చని ఆయన అన్నారు. చెట్ల మధ్య ఖాళీ స్థలంలో పశుగ్రాసాన్ని పెంచుకొని పాడి గేదెలు, గొర్రెలు, మేకలు, నాటు కోళ్ల పెంపకం చేపట్టొచ్చని ఆయన అన్నారు. ఆయిల్ ఫామ్ రైతులకు బిందు సేద్యం రాయితీపై లభిస్తుందని, ఎరువులు ఇతర పంటలపై యాజమాన్యానికి ఎకరాకు 4200 చొప్పున ప్రోత్సాహకాన్ని అందజేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రవి నాయక్ తో పాటు పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ యాదగిరి, జిల్లా మేనేజర్ హరీష్, ఫీల్డ్ ఆఫీసర్ వెంకట్, గ్రామ ఎక్స్ సర్పంచ్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



# మెడికల్ క్యాంపును సమీక్షించిన తహసీల్దార్ ఆంజనేయులు

మునగాల జులై 16 (ప్రజా జ్యోతి): మునగాల మండలం తాడువాయి గ్రామం లో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపు ను సందర్శచిన మునగాల తహసిల్దార్ ఆంజనేయులు గ్రామం లో పారిశుధ్య కార్యక్రమం ఏర్పాటు గురించి, పలు సూచనలు చేయటం జరిగింది.వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, ఇండ్లలలో మురుగు నీరు, నిల్వ లేకుండా, వీదులలో గేదెలను కట్టివేయటం, మానుకోవాలని ప్రజలకు తెలియజేశారు. దోమలు నివారణకోసం వీదులలో బ్లీచింగ్ పౌడర్ నించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలందరూ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా పలు సలహాలు సూచనలు చేశారు. ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ శ్రీశైలం, డాక్టర్ వైష్ణవి, వైద్య సిబ్బంది లింగం రామకృష్ణ, శారద, శ్రీనివాస్, లింగయ్య ,ఏఎన్ఎంలు సుచరిత, మమత, ఆశ వర్కర్లు, గ్రామ కార్యదర్శి అబ్బగాని సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీపై ప్రభుత్వ కొర్రీలు ఎందుకు?

**ంషన్ కార్డు ఉంటేనే రుణమాఫీ అనడంలో అర్ధమేంటి?**



పాలక వీడు, జులై 16(ప్రజా జ్యోతి ): రుణమాఫీ కోసం ప్రభుత్వం పెట్టిన కొర్రీలు చూస్తుంటే ప్రభుత్వంపై ఆర్థిక భారం తగ్గించుకునే ప్రయత్నంలో భాగమేనని సిపిఎం మండల కార్యదర్శి కంగగట్ల అనంత ప్రకాష్ అన్నారు. మంగళ వారం రోజున పాలకవీడు మండల కేంద్రంలో మాట్లాడుతూ రేషన్ కార్డులు పాస్ పుస్తకాలు లేని రైతులు లక్షల్లో ఉన్నారని, ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ధరణి సమస్యల వల్ల చాలామందికి పాస్ పుస్తకాలు రాలేదని, రేషన్ కార్డు పాస్ పుస్తకాలు ఉంటేనే రుణమాఫీ వర్తిస్తుందని నిబంధనలు పెట్టడం సరికాదన్నారు.రీ షెడ్యూల్ చేసుకున్న రైతులకు కూడా రుణమాఫీ ని వర్తింపజేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా 2 లక్షల పైబడి రుణమున రైతులకు మొత్తం చెల్లించిన తర్వాతే రుణమాఫీ చేస్తాననడం సరికాదని,కటాఫ్ తేదీ మధ్యలో ఉన్న రుణాలన్నీ మాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# మాట మార్చిన ప్రభుత్వం

**బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య**



తుంగతుర్తి జులై 16 (ప్రజా జ్యోతి) : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు రైతులందరికీ 2లక్షల రుణ మాఫీ చేస్తామని చెప్పి ఇప్పుడు రేషన్ కార్డు ఉన్నవాళ్లకు మాత్రమే అని మార్గదర్శికాలు విడుదల చేయడం విడ్డూరంగా ఉందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ గతం లో రుణ మాఫీ చేయగా ఎన్నికలకోడ్ వల్ల మిగిలిన వారికి కూడ చేస్తామని ఇప్పుడు కట్ ఆఫ్ డేట్ పెట్టడం వల్ల వారు కూడ నష్ట పోతున్నారని అందువల్ల ప్రభుత్వం పునరాలోచించి అందరికి వర్తింపాచేయాలని అన్నారు.

అలాగే విద్యార్థి ఉద్యమాల మీద నిరుద్యోగుల మీద పోలీస్ దాడులు, అక్రమ అరెస్ట్ లను చేయడానికి ఖండిస్తున్నట్లు తెలిపారు. ప్రతిపక్ష పార్టీల

ఎమ్మెల్యేల పార్టీ పిరాయింపుల మీద ఉన్న శ్రద్ధ సంక్షేమ పథకాలు అమలు చేయడంలో లేదని ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో 4వేల పెన్షన్,కల్యాణ లక్ష్మి తో పాటు తులం బంగారం,మహిళలకు 2500 వందల ఆర్థిక సహాయం,యువ వికాసం,విద్యార్థి భరోసా మొదలగు పథకాలాన్నిటిని వెంటనే అమలు పర్చే దిశగా ప్రభుత్వం పని చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్,పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్,తడకమళ్ల రవి కుమార్, గోపగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# దాతల సహకారం అభినందనీయం

**అన్నదానం పుణ్యకార్యం**
**దేవరశెట్టి. హనుమంతరావు**



కోదాడ టౌన్ జూలై 16 ( ప్రజా జ్యోతి): అన్నదానం పుణ్యకార్యమని గత రెండు సంవత్సరాలుగా అభయాంజనేయ స్వామి వారి భక్తులకు తమకు తోచినంతగా దాతలు చేయూతను అందించినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి. హనుమంతరావు తెలిపారు.కోదాడ పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ ప్రాంగణంలో కొలువై ఉన్న అభయాంజనేయ స్వామి దేవాలయం వద్ద భక్తులకు 104వ మంగళవారం సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని దాతలు, ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామివారి అన్నదాన కార్యక్రమానికి సహాయ, సహకారాలు అందించాల్సిందిగా పట్టణ ప్రజలను వారు కోరారు. ఈ కార్యక్రమంలో దాతలు శ్రీనివాసరావు, నాగమణి, రమేష్, భార్గవి, లిఖిత్, రాజేష్, చల్లా. విజయ శేఖర్, లక్ష్మి,దిలీప్ కుమార్, అనిషా ఆలయ కమిటీ అధ్యక్షులు జూకురి.అంజయ్య,ఆలయ సెక్రటరీ కోట. తిరుపతయ్యషాలయ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, సత్యం, బ్యాటరీ చారి, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కోతుల బారి నుండి పంటను రక్షించేందుకు చర్యలు తీసుకోవాలి

నాగారం జూలై 16 ప్రజా జ్యోతి: కోతుల బారి నుండి పంటను రక్షించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని టి పి సి సి అధికార ప్రతినిధి అన్నెపర్తి జ్ఞానసుందర్ అన్నారు.మంగళవారం నాగారం తహసిల్దార్ బ్రహ్మయ్య కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో కోతుల బెడద ఎక్కువగా ఉందని ప్రజల మీద పడి కరుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.పంటల మీద పడి నాశనం చేస్తున్నాయని అన్నారు. ఈ సమస్యను పై అధికారుల దృష్టి కి తీసుకువెళ్ళి పరిష్కరించాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ఋణ మాపి ప్రకటించడం పట్ల రైతులు సంతొషం వ్యక్తం చేస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కడారి సోమయ్య పాశం యాదవరెడ్డి ముకుందరెడ్డి సురేందర్ రెడ్డి అశోక్ రెడ్డి రామ్మూర్తి ఉపేందర్ సతీష్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.





# అమ్మ మాట- అంగన్వాడి బాట రెండో రోజు కార్యక్రమం

హుజూర్ నగర్, జూలై 16 (ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అమ్మ మాట- అంగన్వాడిబాట రెండో రోజు కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఘనంగా నిర్వహించారు. హుజూర్ నగర్ ఐసిడిఎస్ అంగన్వాడి 3, 5, 7, 10 కేంద్రాల పరిధిలోని టీచర్స్ కే. సునీత, ఆకుల రజిని, రేణుక, నాగమణి ల ఆధ్వర్యంలో పీర్ల కొట్టం నందు కౌన్సిలర్ సంఘ బంధం సభ్యులు ఏ ఎల్ ఎం ఎస్ సి కమిటీ సభ్యులు ఆర్పీలు, తల్లులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో 16వ వార్డు కౌన్సిలర్ కారంగుల విజయ పాల్గొని మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడీ కేంద్రానికి పంపించాలన్నారు. ఆటపాటలతో విద్యాబోధన ప్రైవేటు స్కూలుకు దీటుగా అంగన్వాడీ టీచర్లు అందించే పూర్వ ప్రాథమిక విద్య, ఆంగ్ల బోధన మీ పిల్లలకు నేర్పుతారని తల్లులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఆర్పీలు సుధా, సుజాత, మారెమ్మ, సంఘ బంధం సభ్యులు నాగలక్ష్మి, పద్మ, కళావతి, తల్లులు పద్మ, తిరపమ్మ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# బంగారికుంటలో ఘనంగా శీతల పండుగ

అడవిదేవులపల్లి(మిర్యాలగూడ ),జూలై 16 (ప్రజా జ్యోతి): అడవిదేవులపల్లి మండల పరిధిలోని బంగారికుంట తండ లో గిరిజనుల సాంప్రదాయ పద్ధతిలో శీతల పండుగను మంగళవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను,మొల్కచర్ల మాజీ ఎంపీటీసీ కుర్ర కాంతి కృష్ణ కాంత్ హాజరై మాట్లాడుతూ గిరిజనులు ఎన్నో ఏళ్ల నుండి ఆచార పద్ధతిలో నిర్వహిస్తున్నారని అన్నారు.ఈ శీతల పండగ సందర్భంగా ఏడు దేవతలకు నైవేద్యం, సమర్పించి మొక్కు చెల్లించడం జరుగుతుందన్నారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడిపంటలు పశు పక్ష్యాదులు బాగుండాలని ప్రతి ఏటా ఆషాడ మాసంలో మంగళ వారం రోజున నిర్వహిస్తారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుర్ర సుజాత,తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొర్ర కృష్ణ కాంత్ నాయక్, బాలాజీ, గోల, పూల్సింగ్, శ్రీను,రవి,గ్రామ పెద్దలు బికారి,కొట్య, రంగా , సుజాత లచ్చిరాం, రాజు, బాలా,హాథిరామ్, సీతారాం, వెంకటేశ్వర్లు,లక్ష్మణ్, రవి, బాలు, స్వామి నరసింహ,యువతీ యువకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆంక్షలు లేకుండా రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చెయ్యాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం**



మిర్యాలగూడ, జులై 16,( ప్రజా జ్యోతి ): ఎన్నికలలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన రైతుల రుణమాఫీని ఎలాంటి షరతులు విధించకుండా వ్యవసాయ రుణాలన్నింటికీ రెండు లక్షల రుణమాఫీని అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం పట్టణంలో నిర్వహించిన సిపిఐ మిర్యాలగూడ నియోజకవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వము రైతు రుణమాఫీ జీవోలు 2018డిసెంబర్ 12 నుండి కట్ ఆఫ్ డేట్ నిర్ణయించకుండా, ఇప్పటివరకు ఉన్నటువంటి రుణాలు మరియు బంగారం తాకట్టు పెట్టి వ్యవసాయానికి తీసుకున్న రుణాలు కూడా మాఫీ చేయాలని అన్నారు.కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం విభజన చట్టంలోని అంశాలను అమలు చేయాలని ముఖ్యంగా నదీ జలాల సమస్యను పరిష్కరించాలని కృష్ణా నీటి సమస్యనిపరిష్కరించాలన్నారు. సాగర్ ఎడమ కాలువ మీద ఉన్నటువంటి లెఫ్ట్ అని ప్రభుత్వమే నిర్వహించాలని డిమాండ్ చేశారు. నూతనంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆశలను కొమ్ము చేయకుండా జిల్లాలోని ఎస్ఎల్బీసీ,బ్రాహ్మణ వెల్లెంల, ఉదయ సముద్రం లిఫ్టులను పూర్తి చేయాలని కోరారు.సాగర్ ఆయకట్టు రైతాంగం వర్షాభావ పరిస్థితుల వలన తీవ్ర సంక్షోభంలో ఉన్నారు. ఆయకట్టు రైతంగాని ఆదుకోవాలని, ప్రజా సమస్యలపై నిర్మాణాత్మక పోరాటాలు నిర్వహించాలని ఆయన అన్నారు. ఈ సమావేశానికి ఎండి సయ్యద్ అధ్యక్షత వహించగా, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు,మండల కార్యదర్శులు లింగా నాయక్, యాదగిరి, జిల్లా రైతు సంఘం సహాయ కార్యదర్శి పిల్లా కనకయ్య,మహిళా సంఘం నాయకురాలు దుర్గమ్మ,శాంతా, షమీ,వెంకన్న,కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితోనే కెఆర్ఆర్ డిగ్రీ కళాశాలకు స్వయంప్రతి హోదా

**అటానమస్ హోదా రావడంపై రాష్ట్ర విద్యా కమిషనర్ అభినందనలు తెలిపారు..**

**కేఆర్ఆర్ డిగ్రీ కళాశాల సూర్యాపేట జిల్లా కే వరం.... ప్రిన్సిపాల్ ఎం నాగు**




కోదాడ టౌన్ జులై 16 ( ప్రజా జ్యోతి): కె ఆర్ ఆర్ డిగ్రీ కళాశాలకు స్వయంప్రతిపత్తి హోదా సమిష్టి కృషితో సాధించామని కె ఆర్ ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఏం నాగు వెల్లడించారు మంగళవారం కే ఆర్ ఆర్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోనే ఘనమైన చరిత్ర ఉన్న కేఆర్ డిగ్రీ కళాశాలకు తాను ప్రిన్సిపాల్ గా పనిచేయడం గర్వకారణంగా ఉందన్నారు



గత ఆరేళ్లుగా కళాశాలకు ప్రిన్సిపాల్ గా ఉంటూ గత ఏడాది న్యాక్ అక్రిడేషన్ లో బిం గ్రేడు సాధించామన్నారు. దీన్నే స్ఫూర్తిగా తీసుకొని యు జి సి అధికారు లు అటానమస్ హోదాను ప్రకటించారన్నారు ఈ హోదాతో కళాశాలకు కొత్త కోర్సులు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పోస్టులు మంజూరు అవుతాయన్నారు కళాశాల భౌతిక వసతులకు నిధులు మంజూరు కావడంతో పాటు విద్యార్థులకు ఎంతో సౌలభ్యంగా సేవలు అందుతాయి అన్నారు పరీక్షల నిర్వహణ సిలబస్ కేటాయింపులో కొంత శాతం కళాశాల కు అవకాశం ఉంటుందన్నారు. విద్యార్థులు యూనివర్సిటీ కి వెళ్ళకుండా ఇక్కడినుండే మెమోలు కాన్వకేషన్ ఇతర ధ్రువీకరణలు పొందవచ్చు అని తెలిపారు. కోదాడ నియోజకవర్గానికి కాక సూర్యాపేట జిల్లాకు కె ఆర్ ఆర్ డిగ్రీ కళాశాల వరంగా ఉంటుందన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర విద్యా కమిషనర్ దేవసేనకు కలిసి కళాశాలకు అటానమస్ హోదా రావడం పట్ల అభినందనలు తెలిపామన్నారు కళాశాలకు ప్రహరీ గోడ నిర్మించాలని వినతి పత్రం అందజేశామని పేర్కొన్నారు కళాశాలకు అటానమస్తు హోదా రావడం పట్ల కమిషనర్ అధ్యాపకులకు ప్రిన్సిపాల్ కు విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపినట్లు తెలిపారు. కోదాడ ప్రాంత విద్యార్థులు కళాశాల సదుపాయాలను సద్వినియోగం చేసుకొని కళాశాల చరిత్రకు వన్నెతేవాలన్నారు. ఈ సమావేశంలో కళాశాల అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు



## నూతన బిల్డింగ్ నిర్మాణం చేయాలనీ ఎమ్మెల్యే కుంభంకు అడ్వకేట్‌ల వినతి

భువనగిరి,జులై 16 (ప్రజాజ్యోతి): నూతన కోర్ట్ బిల్డింగ్ నిర్మాణం చేయాలనీ,భువనగిరి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా బార్ అసోసి యేషన్ అధ్యక్షులు బబ్బురి హరినాథ్,ఉపాధ్యక్షులు కలకుంట్ల,జయ,మాట్లాడుతూ పట్టణంలోని మాస్కుంట వద్ద ప్రభుత్వం,నూతన కోర్టు నిర్మాణం కొరకు సర్వే నెంబర్ 740, లో,10,ఎకరాలు స్థలం కేటాయించడం జరిగిందని ఎమ్మెల్యే కు వివరించి పనులు ప్రారంభం చేయాలని కోరడం జరిగిందని,సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే వెంటనే ప్రభుత్వం,తో మాట్లాడి పనులు ప్రారంభం,అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయ వాదులు,కుక్కదువు సోమయ్యయువ న్యాయవాది ఎడమ ప్రవీణ్,నిసంగి సాగర్ బొమ్మ వెంకటేష్,లింగయ్య జుకంటి రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## కెనాల్ కాలువ రీఅలైట్మెంట్ కోసం ఎమ్మెల్యేకు వినత

తుర్కపల్లి మండలం, జులై 16(ప్రజా జ్యోతి): కాలేశ్వరం ప్రాజెక్టులో ప్యాకేజీ నెంబర్ 14 లో భాగంగా ఎం తుర్కపల్లి కెనాల్ నుండి డిస్ట్రిబ్యూటరీ కెనాల్ మల్కాపురం నుండి చిన్న లక్ష్మాపురం వరకు గతంలో సర్వే చేయడం జరిగినదని,కానీ ఆ కెనాల్ గ్రామ రైతులకు ఎంతవరకు ఉపయోగం లేకుండా ఉంది కావున అలైన్మెంట్ మార్చాలని రీ అలైన్మెంట్ కు అవకాశం ఇవ్వాలని గ్రామస్తులు, రైతులతో కలిసి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ విషయంపై తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే తప్పకుండా ఈ సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపిటిసీ కోమటి రెడ్డి సంతోష భాస్కర్ రెడ్డి, తాజా మాజా సర్పంచ్ దూబల శ్రీనివాస్ రెడ్డి ,గ్రామస్థులు, రైతులు పాల్గొన్నారు



## రోడ్డు ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

**రెవెన్యూ కార్యాలయంలో వినతి పత్రం అందజేసిన కొత్తగూడెం గ్రామస్తులు**



అనంతగిరి జూలై16( ప్రజా జ్యోతి): రైతుల పొలాలకు వెళ్లే రోడ్డును అక్రమంగా ఆక్రమించి,ఫెన్సింగ్ వేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కొత్తగూడెం గ్రామానికి చెందిన పలువురు గ్రామ రైతులు సంతకలతో కూడిన వినతి పత్రమును మంగళవారం రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ శ్రీధర్ కు అందజేశారు.అనంతరం రైతులు మాట్లాడుతూ..కొత్తగూడెం గ్రామం నుండి కట్టుకసారం,స్మశాన వాటిక,పల్లె ప్రకృతి వనం డంపింగ్ యార్డ్,రైతుల పొలాలకు వెళ్లే రోడ్డు గత పూర్వీకుల నుండి ఉన్నదని అట్టి రోడ్డును గ్రామానికి చెందిన చేకూరి ప్రసాద్,చేకూరి కోటయ్య ఇద్దరు కలిసి రోడ్డును అక్రమంగా కలుపుకొని సిమెంట్ మోగరాలను పాతి ఫెన్సింగ్ వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అట్టి రోడ్డుకు పెన్సింగ్ తొలగించి మాకు న్యాయం చేయాలని కోరారు.



## జావీద్ మృతి బాధాకరం

**ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి**

హాలియా,జులై16(ప్రజా జ్యోతి) : తెలంగాణ ఉద్యమ నాయకుడు గుర్రంపూడు మండల పరిధిలోని పిట్టలగూడెం మైనార్టీ గురుకుల కళాశాల వ్యాయామ ఉపాధ్యాయుడు షేక్ జావీద్ సోమవారం అకాల మరణం చెందడం బాధాకరమని నల్లగొండ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు.మంగళవారం హజారి గూడెం ఆయన నివాసంలో పార్థివ దేహాన్ని సందర్శించి ఘనంగా నివాళు లర్పించారు.జావీద్ మృతి చాలా బాధాకరమని క్రమశిక్షణ గల క్రీడాకారుడుగా గుర్తింపు తెచ్చుకున్న జావీద్ మరణం తీరని లోటని పేర్కొన్నారు.ఆయన మరణం క్రీడారంగానికి తీరని లోటు అని అన్నారు.ఈ సందర్భంగా జావీద్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సుమతి పురుషోత్తం,కౌన్సిలర్ వర్ర వెంకటరెడ్డి,హాలియా పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వడ్డే సతీష్ రెడ్డి,హజారి గూడెం మాజీ సర్పంచ్ వద్ది రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,షేక్ జలీల్,కూన్ రెడ్డి అబ్బిరెడ్డి,అంజద్ ఖాన్,గుంటుక మధుసూదన్ రెడ్డి, బండి రమేష్,రావులపాటి ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మోతె మండల కేంద్రంలో ఘోర రోడ్డు ప్రమాదం

**ఆగి ఉన్న డిసిఎం ను మరో డిసిఎం ఢీకొట్టడంతో డ్రైవర్ అక్కడికక్కడే మృతి....**



మోతె జూలై 16( ప్రజా జ్యోతి ): ఆగి ఉన్న డిసిఎం ను వెనుకాల వస్తున్న మరో డిసిఎం ఢీకొట్టడంతో డీసీఎం డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన సూర్యాపేట జిల్లా మోతె మండల కేంద్రంలోని సూర్యాపేట ఖమ్మం జాతీయ రహదారిపై సోమవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది ఎస్సై యాదవేందర్ రెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కాకినాడ నుంచి హైదరాబాద్ కు నూనె ప్యాకెట్ల లోడుతో ఏపీ జీరో ఫైవ్ టీ ఎం 3177 గల డీసీఎం తో కిర్లంపూడి జిల్లా గోనెడ మండలం ఈస్ట్ గోదావరి గ్రామానికి చెందిన నలం శెట్టి ఎప్పి రిమ్ 32 ఖమ్మం నుంచి హైదరాబాదుకు వస్తుండగా ఖమ్మం నుంచి హైదరాబాదుకు సెంట్రింగ్ కర్రలలోడుతో వెళ్తున్న డీసీఎం మధ్యాహ్నం సమయంలో క్లచ్ ప్లేట్లు ఆగిపోవడం తో మోతే మండల కేంద్రం లో జాతీయ రహదారి వెంబడి నిలుపుదల చేశాడు రాత్రిపూట కర్రల లోడు వెనకాల నుంచి వస్తున్న డీసీఎంకు కనిపించకపోవడంతో ఆగి ఉన్న డీసీఎంను



వెనకాల బలంగా ఢీకొట్టడంతో డ్రైవర్ నలం శెట్టి అక్కడికక్కడే మృతి చెందాడు పెట్రోలింగ్ నిర్వహించాల్సిన పోలీసులు రోడ్ల వెంబడి ఆగి ఉన్న వాహనాలను గుర్తించకపోవడంతోనే ఈ సంఘటన జరిగిందని వాహనదారులు ఆరోపిస్తున్నారు.

మృతునికి తల్లిదండ్రి అన్నదమ్ములు ఉన్నారు తమ్ముడు నలంశెట్టి మనీషా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై యాదవ్ రెడ్డి తెలిపారు.

## ఈనెల 30,31 తేదీలలో గిరిజన చైతన్య సదస్సు

మఠంపల్లి జూలై 16 ప్రజా జ్యోతి : తెలంగాణ గిరిజన సంఘం సూర్యాపేట జిల్లా ఆధ్వర్యంలో మండల కేంద్రమైన మఠంపల్లి లో ఈ నెల 30,31 తేదీలలో జిల్లా స్థాయి చైతన్య సదస్సు నిర్వహిస్తున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షులు మాలోతు బాలు నాయక్, రాష్ట్ర నాయకులు భూక్యా పాండు నాయక్ లు తెలిపారు.మంగళవారం కార్యక్రమానికి సంభందించిన కరపత్రాన్ని మఠంపల్లి ఆవిష్కరణ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు తేజవత్ స్వామి నాయక్,బానోతు రాము నాయక్, మాలోతు రాజు నాయక్, వెంకటేశ్వర్లు నాయక్,భూక్యా సామియా నాయక్ పాల్గొన్నారు.



# మూడు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల లోపల బాల బాలికలను అంగన్వాడి కేంద్రంలో చేర్పించాలి

## రెండవ రోజు అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం



మఠంపల్లి జూలై 16 ప్రజా జ్యోతి : మఠంపల్లి మండలం బక్కమంతుల గూడెం సెక్టార్ పరిధిలోని క్రింది తండ, కొత్త దొనబండ తండా, కాల్వపల్లి తండా,అల్లీపురం గ్రామ పంచాయతీలో అమ్మ మాట – అంగన్వాడీ బాట కార్యక్రమం మంగళవారం గ్రామల లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం అంగన్వాడీ సూపర్ వైజర్ నిర్మల, టీచర్లు నాగలక్ష్మి, సంతోషి కూమారి, రాజ్యలక్ష్మి,మంజుల అధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ నిర్మల మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు పిల్లలను ప్రతి ఒక్క చిన్నారిని అంగన్వాడి కేంద్రంలో చేర్పించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామంలోని వాడ వాడల తిరుగుతూ చిన్నారులు అంగన్వాడి సెంటర్లలో చేర్పించాలని చిన్నారుల తల్లులకుకు సూచించారు. ఐదు సంవత్సరాల లోపు చిన్నారులు బడికి అలవాటు చేసినట్లయితే త్వరితగతిన వారు అలవాటు పడి పాఠశాలకు వెళ్లేందుకు సిద్ధమవుతారన్నారు. అదేవిధంగా ప్రభుత్వం అందించే పౌష్టిక ఆహారాన్ని కూడా చిన్నారులకు అంద జేయడంతో ఆ చిన్నారులు చురుకుగా తయారవుతారు అన్నారు. చిన్నారులను పట్టించుకోవడంతో పౌష్టికాహార లోపానికి గురై వారిలో ఎదుగుదల తగ్గుతుందన్నారు. అందుకోసం ప్రతి చిన్నారిని తప్పకుండా ఐసిడిఎస్ కేంద్రాలలో చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ కార్యదర్శులు రాజు,నాగిరెడ్డి, ఆశా వర్కర్ లక్ష్మి, ఆయాలు సంక్రాంతి,కోటమ్మ,గర్భిణీ స్త్రీలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# యువకుడు అదృశ్యం



నిడమనూరం, జూలై 16(ప్రజాజ్యోతి): యువకుడు సభావత్ నరేందర్ (28)అదృశ్యమైన సంఘటన నిడమనూరు మండలం మార్లగడ్డతండ గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. నిడమనూరు ఎస్ ఐ గోపాల్ రావు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మర్లగడ్డ తండాకు చెందిన సభావత్ నరేందర్ మూడు నెలల క్రితం త్రిపురారం మండలం డొంకతండ గ్రామానికి చెందిన ధనావత్ నందినితో వివాహం జరిగింది. వీరు గత రెండు నెలలుగా హైదరాబాదులో నివసిస్తున్నారు. భార్యాభర్తల మధ్య చిన్నపాటి తగాదాలు రావడంతో నెల రోజుల క్రితం భార్యాభర్తలు కలిసే మర్లగడ్డ తండలోని సొంత ఇంటికి చేరుకొని ఇద్దరు అక్కడే కలిసి జీవనం సాగిస్తున్నారు. జూలై 13న మార్లగడ్డ తండ నుంచి ఉదయం10 గంటలకు బయటికి వెళ్ళొస్తానని చెప్పి తన యాక్టివా స్కూటీ మీద వెళ్లి తిరిగి ఇప్పటికి ఇంటికి రాకపోవడంతో చుట్టుపక్కల,బంధువుల దగ్గర వెతికిన ఆచూకీ లభించలేదు. భర్త రెండు రోజులైనా ఇంటికి తిరిగి రాకపోవడంతో ఆమె తల్లిగారింటికి వెళ్లిపోయింది. ఇతనికి చిన్నప్పుడే తల్లిదండ్రులు మరణించారు. నాటి నుంచి పెదనాన్న సభావాత్ మంగ్ల పెంపకంలో పెరిగాడు. సభావత్ మంగ్ల ఫిర్యాదు మేరకు నిడమానూరు ఎస్ఐ గోపాల్ రావు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# బెల్ట్ షాపులు నిర్వహిస్తే బెండు తీస్తాం

## చండూర్ ఎస్ఐ సురేష్



చండూరు జులై 16 (ప్రజా జ్యోతి ) చండూరు గ్రామాలలో బెల్టు దుకాణాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని చండూర్ ఎస్సై సురేష్ అన్నారు. గ్రామాలలో ఎవరైనా మద్యం విక్రయిస్తున్నట్లయితే తమకు సమాచారం ఇవ్వాలన్నారు బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. అలాగే గంజాయి అమ్మకాల పైన కూడా గట్టిగా నిఘా పెట్టినట్లు తెలిపారు. గంజాయి తీసుకుంటున్నట్లుగా అనుమానం ఉన్న వ్యక్తులను పోలీస్ స్టేషన్కు తీసుకొచ్చి కౌన్సిలింగ్ ఇస్తున్నట్లు తెలిపారు. గంజాయి విక్రయాల పైన గాని ఎవరైనా గంజాయి తీసుకున్నట్లుగాని సమాచారం ఇస్తే చర్యలు తీసుకుంటామన్నారు. సమాచారం ఇచ్చినవారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.



# ఘనంగా రాజగోపాల్ రెడ్డి తనయుడి జన్మదిన వేడుకలు

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు

మునుగోడు జూలై16(ప్రజాజ్యోతి): మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తనయుడు యువ నాయకుడు కోమటిరెడ్డి సంకీర్త్ రెడ్డి జన్మదిన వేడుకలు మునుగోడు మండల కేంద్రం అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భీమనపల్లి సైదులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసారు. తదనంతరం బానిసంచ కాల్చి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మునుగోడు పట్టణ అధ్యక్షులు సాగర్ల లింగస్వామి,మాజీ సర్పంచులు,యన్. యాదగిరి,నకిరెకంటి, యాదయ్య,పంతంగి స్వామి,జాజుల సత్యనారాయణ,మేడి యాదయ్య,వనం యాదయ్య,మాదగోని రాజేష్,మాజీ ఎంపీటీసీ పందుల భాస్కర్,మాజీ కో ఆప్షన్ ఎండి అన్వర్,భీమనగోని స్వామి,మాధగోని దేవలోకం,కాటం వెంకన్న, బీసం గంగరాజు, బొల్లంమహేష్,ఈర్ల లింగస్వామి,జిట్టగోని సైదులు,తీగల స్వామి,ఈద పవన్,దోటి వెంకన్న,దాసరి గోవర్ధన్,బేరి కృష్ణయ్య, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలి



తుర్కపల్లి మండలం, జులై 16(ప్రజా జ్యోతి) ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు శత్రునాయక అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ వెంటనే ఏలాంటి షరతులు లేకుండా మాఫీ చేయాలని, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన కండిషనర్ జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలి అని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు యాటపెంటయ్య కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి గారు జిల్లా అధికారి ప్రతినిధి మేకల శ్రీనివాస్ జిల్లా కార్యవర్గ సభ్యులు రమేష్ మాజీ మండలాధ్యక్షుడు లక్ష్మీనారాయణ మండల ప్రధాన కార్యదర్శి ఏడుముల్ల ఆంజనేయులు మండల ఉపాధ్యక్షులు బినారం కనకయ్య బీజేవైఎం జిల్లా కార్యదర్శి మేకలపాండు సీనియర్ నాయకులు చెల్మయ్య %చ్% మోర్చా మండల అధ్యక్షులు వంకడోత్ రాము నాయక్ జిల్లా కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు పాముల రామచంద్రం మండల సోషల్ మీడియా కన్వీనర్ గోపి బూత్ అధ్యక్షుడు బోల్ల జాంగిర్ మోహన్ నాయక్ నరేందర్ నాయక్ భానోత్ శ్రీకాంత్ నాయక్ బానోత్ రాజేంద్ర నాయక్.. తదితరులు పాల్గొనడం జరిగింది

# ఐఐఐటి బాసరకు ఎంపికైన ఆదర్శ విద్యార్థిని

నిడమనూరు, జూలై 16(ప్రజాజ్యోతి ):ఐఐఐటి బాసర కి ఆదర్శ విద్యార్థిని చిమట మనుశ్రీ ఎంపికైంది. నిడమనూరు మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 2023-24 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన చిమట మనుశ్రీ మంగళవారం ప్రకటించినటువంటి ఐఐఐటి బాసర ఫేజ్ 2లో సీటు సాధించింది. ఈ సందర్భంగా చిమట మనుశ్రీ ని పాఠశాల ప్రిన్సిపాల్ రంజిత ,అధ్యాపకులు,తోటి విద్యార్థులు ,యఅభినందించారు.



# కొండమల్లేపల్లి మండల ప్రజలకు తొలి ఏకాదశి పర్వదిన శుభాకాంక్షలు

## కొండమల్లేపల్లి మాజీ ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి

కొండమల్లేపల్లి,జులై 16, ప్రజాజ్యోతి: కొండమల్లేపల్లి మండల ప్రజలకు తొలి ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని కొండమల్లేపల్లి మండల మాజీ ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏడాది పొడవునా ఉండే 24 ఏకాదశుల్లో ఆషాఢ శుక్ల ఏకాదశి తొలి ఏకాదశిగా పరిగణిస్తారు. ఈ రోజు నుంచి ప్రతి వారానికి, పదిహేను రోజులకోసారి ఏవో పండుగలు ఉంటూనే ఉంటాయి. మొదట వచ్చే ఈ ఏకాదశి ని సుదీనం గా భావిస్తు తొలి పర్వదినం గా చేసుకుంటామని ఈ ఆషాడ శుద్ధ ఏకాదశి ని ప్రజలంతా అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.. కొండమల్లేపల్లి మండల ప్రజలందరికి తొలిఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు..



# పోచంపల్లిలో డ్రగ్స్‌పై అవగాహన ర్యాలీ

**డ్రగ్స్ కు బానిసలై యువత జీవితాలను నాశనం చేసుకోవద్దు**

**ఎస్ఐ భాస్కర్ రెడ్డి**




భూదాన్ పోచంపల్లి, జులై 16 (ప్రజాజ్యోతి): పట్టణ కేంద్రంలో ఎస్ఐ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం డ్రగ్స్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక పోలీస్టేషన్ నుండి గాంధీ విగ్రహం వరకు విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ కు బానిసలై యువత జీవితాలను నాశనం చేసుకోవద్దు అంటూ కోరారు. అలాగే పోచంపల్లి పరిధిలో డ్రగ్స్ పై ప్రత్యేక నిఘా ఉంచినట్లు చెప్పారు. తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ఐ సైదిరెడ్డి కానిస్టేబుల్ వినోద్ కిరణ్ రవీందర్ శ్రీనివాస్ శేఖర్ సంజీవ్ విద్యార్థులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత గుట్కాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు ఎస్సై రామాంజనేయులు



మఠంపల్లి జూలై 16 ప్రజా జ్యోతి : మఠంపల్లి మండలం చౌటపల్లి గ్రామంలో మంగళవారం ప్రభుత్వంచే నిషేదించిన గుట్కాలు లను కిరాణం షాపులలో తనిఖీలు లో భాగంగా నిషేధిత గుట్కాలు అమ్ముతున్న పిండ్రాంతి నాగేశ్వరావు మరియు శ్రీరంగం దుర్గారావు ల మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామాంజనేయులు తెలిపారు.

# శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమం



చిలుకూరు జులై 16 (ప్రజా జ్యోతి) : చిలుకూరులోని కాలవద్దులో గల శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆషాడ మాసం సందర్భంగా మంగళవారం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు చించాపట్టణం రజినీకాంత్ ఆచార్య, చైర్మన్ కొడాలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అన్నదానం మహా పుణ్య కార్యం అని అన్నారు. మీట్స్ ఇంజనీరింగ్ కళాశాల యజమాన్యం వారు ఆర్థిక సహాయం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరరావు, చైర్మన్ కొడారు వెంకటేశ్వర్లు, రక్షకులు చింతా పట్టణం రజినీకాంత్ ఆచార్య, తదితరులు పాల్గొన్నారు.



# దోస పహాడ్ గురుకుల స్కూల్‌లో విద్యార్థిని అనుమాన స్పదంగా మృతి

**విద్యార్థిని మృతిపై తండ్రి ఆవేదన వ్యక్తం**

**టీచర్ల నిర్లక్ష్యంతో మా కూతురు చనిపోయిందని బాలిక తండ్రి ఆరోపణ**






పెన్ పహాడ్ మండలం ప్రతినిధి, జూలై 16 (ప్రజా జ్యోతి): పెన్ పహాడ్ మండల పరిధిలోని దోసపహాడ్ గ్రామ శివారులో ఉన్న గురుకుల పాఠశాలలో విద్యార్థిని సరస్వతి అనుమానాస్పదంగా మృతిచెందింది. టీచర్ల నిర్లక్ష్యంతో మా కూతురు చనిపోయిందని బాలిక తండ్రి ఆరోపించారు. పాపను పాఠశాలకు పంపి మూడు రోజులైంది. ఆదివారం తమతో ఫోన్ మాట్లాడింది. పాపకి ఎలాంటి అనారోగ్య సమస్య లేదు, ఉదయం స్కూల్ నుండి ఫోన్ చేసి పాపకి జ్వరం వచ్చింది తీసుకెళ్లమని చెప్పారు. తీరా ఇక్కడికి వచ్చాక చనిపోయిందని తన తండ్రి మీడియాతో మాట్లాడుతూ కన్నీటి పర్యంతమయ్యారు. నూతనకల్ మండలం మచనాపల్లి గ్రామనికి చెందిన కొంపెల్లి సోమయ్య నవ్య దంపతులకు ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు సంతానం చిన్న కూతురు సరస్వతి వయసు పది సంవత్సరాలు మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల ధూపహాడ్, ఐదవ తరగతిలో అడ్మిషన్ వచ్చింది. మృతురాలు సరస్వతికి హాస్టల్ గదిలో ఉండగా రాత్రి నుండి జ్వరం వస్తుంది జ్వరం ఎక్కువ అయినందున రాత్రి డ్యూటీ లో ఉన్న జీఎన్ఎమ్ జ్యోతి అమ్మాయిని చూడగా జ్వరం ఎక్కువగా ఉన్నందున నాగమణి అనే టీచర్ను తీసుకొని ఇద్దరు కలిసి దోస పహాడ్ గ్రామంలో ఆర్.ఎం.పి వైద్యులు ప్రణయ్ వద్దకు వెళ్లారు. ఆర్ఎంపీ డాక్టర్ విద్యార్థినికి ఇంజక్షన్ చేసిన జ్వరం తగ్గక పోగా సీరియస్ గా ఉండడం వల్ల 108 అంబులెన్స్ లో తీసుకొని ఉదయం 7:30 కు సూర్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వెళ్లారు డ్యూటీ డాక్టర్ చూసి అమ్మాయి అప్పటికే చనిపోయినట్లుగా నిర్ధారణ చేసి చెప్పాడు ఇట్టి విషయాన్ని తల్లిదండ్రులకు తెలియజేయగా వారు వచ్చి తన కూతురు చావుకు ప్రిన్సిపాల్ విజయలక్ష్మి మరియు స్కూల్ సిబ్బంది కారణం నా కూతురు మరణం పై అనుమానం ఉన్నదని పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇచ్చాడు ఎస్సై పెరిక రవీందర్ అనుమానం మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడతామన్నారు

# అమ్మ మాట.. అంగన్వాడీ బాట

**అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల సంఖ్య పెంచేందుకు స్పెషల్ డ్రైవ్**



కోదాడ టౌన్ జూలై 16 ( ప్రజా జ్యోతి): కోదాడ,జులై 16:అంగన్వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్య అమలు చేస్తుండడంతో బడిబాటను మరోసారి నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇటీవల అంగన్వాడీ బడిబాటలో భాగంగా పలువురు చిన్నారులు అంగన్వాడీ కేంద్రాల్లో చేరారు. మిగిలిన వారిని కూడా చేర్పించేందుకు మంగళవారం తమ్మర బండపాలెం లో అమ్మ మాట.. అంగన్ వాడీ బాట కార్యక్రమం చేపట్టినారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ వెంకటరమణ మాట్లాడుతూ ప్రభుత్వం ఇటీవల అంగన్వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్యను అమలు చేయాని నిర్ణయించింది. ఈ మేరకు అంగన్వాడీ టీచర్లకు పూర్వప్రాథమిక విద్య (ఈసీసీ)పై ప్రత్యేకంగా శిక్షణ అందించారు. శిక్షణ పొందిన మేము పిల్లలకు ఆటపాటలు,కథలతో పాటు,సంభాషణ నైపుణ్యాలు నేర్పిస్తున్నామని అన్నారు. చిన్నారుల సంఖ్యను పెంచేందుకు అంగన్వాడీ బాట కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. పూర్వ ప్రాథమిక విద్య,బోధనా పద్ధతులపై తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూలు ప్రధానోపాధ్యాయురాలు ఇందిరా ప్రియదర్శిని, అంగన్వాడి టీచర్లు షేక్ లాల్ బి, రమ,ఆశ కార్యకర్త కవిత, అంగన్వాడీ పిల్లలు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# అమ్మ మాట అంగన్వాడి బడిబాట

**ఆటపాటలతో మానసిక శారీరక అభివృద్ధికి కృషి**

**3-6 సంవత్సరాల పిల్లలను అంగన్వాడీ కేంద్రాల లో చేర్పించండి.**



పాలక వీడు, జులై 16(ప్రజా జ్యోతి ): మంగళ వారం రోజున పాలక వీడు మండలంలోని బొత్తల పాలెం గ్రామంలో అంగన్వాడి 1, 2 కేంద్రాల ఆధ్వర్యంలో జాతీయ నూతన విద్యా విధానంలో భాగంగా నూతనంగా రాష్ట్రంలో ఏర్పడిన తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు అమ్మ మాటు అంగన్వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు కందగట్ల ప్రేమలత, దేవరకొండ జానకమ్మ లు మాట్లాడుతూ మూడు సంవత్సరాల నుండి 3-6 సంవత్సరాల పిల్లలకు అంగన్వాడి కేంద్రాల్లో ఫ్రీ స్కూల్ విద్యను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చినదని పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని తెలిపారు. ఎవరూ కూడా ఇట్టి పిల్లలను ప్రైవేటు స్కూళ్లకు పంపకుండా ప్రభుత్వం ఇస్తున్నటువంటి పౌష్టికాహారం ఫ్రీ స్కూల్ విద్యను ఉపయోగించుకోవాలని కోరారు. అంగన్వాడీ కేంద్రాల్లో పూర్వ గణిత భావనలు, ఆటపాటలతో మేధో వికాసం, శారీరక అభివృద్ధి, సృజనాత్మక, మంచి అలవాట్లు మానస మానసిక వికాసంతో కండరాల అభివృద్ధి, చిన్నారుల బరువుల పెరుగుదల అంగన్వాడీ టీచర్ల పర్యవేక్షణలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని వారు తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వం మెరుగైన పోషక ఆహారం గర్భిణీలకు బాలింతలకు పిల్లలకు అందిస్తున్నదని వాటిని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు తో పాటు గ్రామపంచాయతీ కార్యదర్శి ఉప్పెల్లి బాబు, ఆశా కార్యకర్త నాగ సుకన్య, సంఘు బంధ నాయకురాలు కందగట్ల భానుమతి, దేవరకొండ మరియమ్మ, రామినేని కనకమ్మ, వివోఏ సుందరి నాగమణి, తల్లులు భోగాల పద్మ, షేక్ మైబు, కోన సంధ్య, మట్టమ్మ వసంత తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించాలంటూ ఎస్సైకి వినతి

మిర్యాలగూడ, జులై 16,( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ పట్టణంలో ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించాలంటూ మంగళవారం బీసీ సంఘం ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఎస్ఐ బండి మోహన్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన మిర్యాలగూడ పట్టణంలో సాగర్ రోడ్డులో ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉన్నదన్నారు. ముఖ్యంగా గణేష్ మార్కెట్ పెద్ద బజార్ ,డాక్టర్స్ కాలనీ కూరగాయల మార్కెట్ ముందు, ప్లైఓవర్ బ్రిడ్జి దగ్గర ట్రాఫిక్ సమస్య ఉన్నదని ట్రాఫిక్ ఎస్ఐ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. రెండు రోజులు మాత్రమే ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ క్లియర్ చేశారని,మరల యధావిధిగా ట్రాఫిక్



సమస్య ఎక్కువైందని అన్నారు. డాక్టర్స్ కాలనీలో చిన్న అంబులెన్స్ కూడా వెళ్లే పరిస్థితులు లేవన్నారు. ద్విచక్ర వాహనదారులు హాస్పిటల్ ముందు కాకుండా, రోడ్డుపైనే పార్కింగ్ చేయడంతో చాలామంది ప్రజలు రోగులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రోడ్డుమీద తోపుడు బండ్లు రాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం కన్వీనర్ చేగొండి మురళీ మోహన్, జిల్లా కార్యదర్శి బంటు కవిత, మిర్యాలగూడ నియోజకవర్గం బీసీ సంఘం అధ్యక్షుడు, చిలుకల మురళీ యాదవ్,, సురేష్ యాదవ్, కిరణ్, బీరప్ప, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత పొగాకు ఉత్పత్తుల నిల్వలపై టాస్క్ ఫోర్స్, స్థానిక పోలీసుల దాడి

## 10లక్షల విలువైన సరుకు స్వాధీనం



మిర్యాలగూడ, జులై 16,( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ పట్టణంలో మంగళవారం ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందం, స్థానిక పోలీసులు సంయుక్తంగా దాడి చేసి సుమారు 10లక్షల విలువైన ప్రభుత్వ నిషేధిత పొగాకు ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నారు. వన్ టౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గోపారపు రాజు వద్ద 1.50 లక్షల విలువైన సరుకును, ఆకుతోట నరసింహా వద్ద రెండు చోట్ల 7.50లక్షల విలువైన సరుకు, పందిరి శ్రీను వద్ద 50 వేల విలువైన సరుకును పట్టుకున్నట్లు తెలిపారు. ఈ సంఘటన కేసు నమోదు అయ్యిందా, లేదా అనే విషయం తెలిపేందుకు మాత్రం వన్ టౌన్ పోలీసులు సుముఖత వ్యక్తం చేయకపోవడం గమనార్హం. సదరు వ్యక్తులపై గతంలో కూడా కొద్ది రోజుల క్రితమే దాడి చేసి, భారీగా గుట్కా నిల్వలు పట్టుకున్నప్పటికీ, సదరు వ్యాపారులు కోర్టు నుండి రిలీజ్ ఆర్డర్ తెచ్చుకున్నట్లు, జిఎస్టి బిల్లులపై సాగించే వ్యాపారాన్ని పోలీసులు అడ్డుకోకుండా స్టే తెచ్చుకున్నట్లు సమాచారం.

# త్యాగానికి ప్రతీక మొహరం

చండూర్, జులై 16(ప్రజా జ్యోతి ) చండూరు మున్సిపాలిటీ కేంద్రంలోని మరియు కస్తాల గ్రామంలోని పెద్ద మసీదు దగ్గర మంగళవారం నాడు పీర్ల ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పీర్లను డప్పులతో ఊరేగిస్తూ ఇంటింటికి కులాలకు, మతాలకు అతీతంగా వేడుకలునిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు , గ్రామ పెద్దలు యువకులు మహిళలు, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# "నమస్తే" తెచ్చిన తంట

## కత్తెర పోట్ల వరకు వచ్చిందంట..!

### ఘర్షణలో తీవ్ర గాయాలతో హైదరాబాదులో చికిత్స పొందుతున్న యువకుడు



మిర్యాలగూడ, జులై 16,( ప్రజా జ్యోతి ) : నమస్తే పెట్టి పలకరించలేదనే విషయం లో వాదోప వాదాలతో మొదలై...చినుకి చినికి గాలి వానగా... ఘర్షణగా మారి కత్తెరతో దాడి చేసుకునే వరకు వెళ్లడంతో... దాడిలో ఒకరికి తీవ్ర గాయాలపాలయ్యి... హైదరాబాద్ తరలించి చికిత్స అందించాల్సిన పరిస్థితి ఏర్పడిన ఘటన మిర్యాలగూడ పట్టణంలోని తాళ్లగడ్డలో చోటుచేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తాళ్లగడ్డకు చెందిన చింతకాయల రఘు, మహేష్ అరుగుపై కూర్చుని మాట్లాడుతుండగా మరో యువకుడు గుడిసె అశోక్ అటుగా వెళుతూ మహేష్ ని పలకరించి నమస్తే పెట్టాడని తెలిపారు. దీంతో పక్కనే ఉన్న రఘు తనకు నమస్తే ఎందుకు పెట్టలేదు అంటూ అశోక్ తో వాదనకు దిగాడని తెలిపారు. మాట మాట పెరగటంతో వాదన కాస్త ఘర్షణగా మారి ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారని తెలిపారు. ఈ దాడిలో రఘు కత్తెరతో అశోక్ పై దాడి చేయడంతో అశోక్ తీవ్రంగా గాయపడ్డాడని తెలిపారు. గమనించిన బంధువులు అతన్ని మిర్యాలగూడ ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండటం తో డాక్టర్ల సలహా మేరకు మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలించినట్లు సమాచారం. ఈ సంఘటనపై బాధితుని తండ్రి గుడిసె వెంకటేశ్వర్లు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వన్ టౌన్ సిఐ సుధాకర్ తెలిపారు.

# బిసి కాలనీలో నీళ్ల కొరత

## గత నాలుగు రోజులుగా నీళ్ల కరువు :



తిరుమలగిరి జూలై 16 (ప్రజా జ్యోతి) : తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని బీసీ కాలనీలో గత నాలుగు రోజులుగా నీళ్లు రాకపోవడంతో అక్కడి ప్రజలు తాగనీకి నీళ్లు లేక మొహం కడుక్కోవడానికి కనీస అవసరాలకు నీళ్లు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు ఇకనైనా సంబంధిత మున్సిపల్ అధికారులు మేలుకొని బీసీ కాలానికి కనీసం బోర్ కనెక్షన్ ఇచ్చి అయినా నీళ్లు పెట్టగలరని ప్రజలు వేడుకుంటున్నారు

# నిషేధిత పొగాకు ప్యాకెట్లు స్వాదీనం

హుజూర్ నగర్, జులై 16 (ప్రజా జ్యోతి): పట్టణంలోని నల్లగొండ పాన్ షాప్ పై రైడ్ చేసి సుమారు 3 వేల విలువగల నిషేధిత పొగాకు ప్యాకెట్లను స్వాదీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్ఐ ముత్తయ్య తెలిపారు. మంగళవారం నమ్మదగిన సమాచారం మేరకు సిబ్బందితో కలిసి పాత బస్ స్టాండ్ నందు గల నల్లగొండ పాన్ షాప్ యజమాని తక్కువ ధరకు అఖిల్ అను వ్యక్తి నుండి గుట్కాలు కొనుగోలు చేసి, ప్రక్కన టైలర్ షాప్ లో, కొంత హ్యాపీ బట్టల షాప్ లో గుట్కాలు ఉంచి అవసరం ఉన్న వారికి ఎక్కువ ధరకు అమ్ముచుండగా పట్టుబడి చేసినట్లు తెలిపారు. నల్లగొండ పాన్ షాప్ నుండి కొంత, నాగేందర్



టైలర్ షాప్ నుండి, హ్యాపీ బట్టల షాప్ నుండి మరికొంత గుట్కా ప్యాకెట్లు స్వాదీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలు - నేరాలు పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

## టూ టౌన్ ఎస్ఐ కృష్ణయ్య

మిర్యాలగూడ, జులై 16,( ప్రజా జ్యోతి ): సమాజం లో జరిగే నేరాలు, నూతన చట్టాల పట్ల విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని టూ టౌన్ ఎస్ఐ ఎస్.కృష్ణయ్య అన్నారు. మంగళవారం పట్టణంలోని బకల్వాడ హైస్కూల్లో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాలతో ఏర్పాటుచేసిన జాగృతి పోలీస్ కళాబృందం అవగాహన సభలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాలు,బాల్య వివాహాల నిర్మూలన,సైబర్ నేరాలు, మారిన నూతన చట్టాలపై ప్రతి ఒక్కరు విద్యార్థి దశ నుండి అవగాహన పెంచుకోవాలని కోరారు. పోలీస్ కళాబృందం వారు పాటలు, నాటికలు, నృత్యాల తో విద్యార్థులకు పూర్తి అవగాహన కల్పించారు. ఆడవారికి ఎలాంటి ఆపదలు ఎదురైనా షీ టీంకు కానీ, 100 నెంబర్ కి కానీ డయల్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




# ఘనంగా ఖదీర్ జన్మదిన వేడుకలు

కొండమల్లేపల్లి,జూలై 16, ప్రజాజ్యోతి: కొండమల్లేపల్లి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి ఆధ్వర్యంలో మన కార్యాలయం-మనందరి కార్యాలయంలో" యువ నాయకులు ఎండీ .ఖదీర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మండల అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉన్నదని, వారురాజకీయాలలో రాణిస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచే విధంగా తమ ఆలోచనలు కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ జడ్పిటిసి సలహాదారులు పసునూరి యుగేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు రామావత్ జగన్ నాయక్, రాణి రాజు నాయక్, సుమలత భాస్కర్, మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, యువజన కాంగ్రెస్ మండల





అధ్యక్షులు మంగ్య నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అందుగుల లింగయ్య, చుండూరు వెంకటేశ్వర్లు, కోడిదాల వెంకటయ్య, వస్కుల బక్కులు, వస్కుల శ్రీను, వరికుప్పల శ్రీను, బూడిద మల్లేష్, బోడ రాములు, ప్రెస్ అసోసియేషన్ అధ్యక్షులు ఏరుకొండ రాము, యేకుల సురేష్, కృష్ణ, తుకారాం, మోత్య నాయక్, యాదగిరి, మురళి, కొర్ర గణేష్, రమేష్ నాయక్, శంకర్, రవి, రజనీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన నిర్మాణాలకు ముందస్తు అనుమతి తప్పనిసరి

## మున్సిపల్ కమిషనర్ యూసఫ్



మిర్యాలగూడ, జూలై 16,( ప్రజా జ్యోతి ) : మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో ఏదైనా నిర్మాణాలు చేపడితే ముందస్తు అనుమతి తీసుకోవాలని కమిషనర్ ఎండీ. యూసుఫ్ కోరారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ అనుమతి లేని కూల్చడం, వాటిపై వంద శాతం ఆస్తి పన్ను విధించడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. పట్టణంలో అనుమతులు లెని భవనాలకు వంద శాతం పన్ను విధించి ఉన్నామని స్పష్టం చేశారు. కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలను గుర్తించి టాస్క్ ఫోర్స్ బృందంతో కలిసి కూల్చే పనులు చేస్తామని తెలిపారు. టాస్క్ ఫోర్స్ లో పోలీస్, రెవిన్యూ, ఆర్ అండ్ బి, టౌన్ ప్లానింగ్ అధికారులుంటారని, కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలను తొలగిస్తామని ఆయన చెప్పారు. అదేవిధంగా 70 చదరపు గజాల స్థలంలో నిర్మాణాలకు అనుమతి తప్పదని అయితే ఫీజు చెల్లించాల్సిన అవసరం ఉండదని ఆయన అన్నారు. అదేవిధంగా శిధిల భవనాలు, పాత ఇళ్లు వర్షాలకు కూలిపోయే అవకాశం ఉంటుందని, ప్రాణనష్టం జరగకుండా వాటిని గుర్తించి కూల్చే పనులు చేస్తామని తెలిపారు. కూల్చబడే శిధిల భవనాలు, గృహ యజమానులకు నిర్మాణం జరిగే వరకు తాత్కాలిక పునరావాసం కమ్యూనిటీ హాల్లలో కల్పిస్తామని హామీ ఇచ్చారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసిన ఆర్ఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు



తిరుమలగిరి జూలై 16 (ప్రజా జ్యోతి) : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి ఆర్ఎంపి పిఎంపి లకు ట్రైనింగ్ క్లాసులు నిర్వహించి సర్టిఫికెట్స్ ఇవ్వాలని చెప్పినందుకు హర్షం వ్యక్తం చేసిన తిరుమలగిరి ఆర్ఎంపీల అధ్యక్షుడు రామచంద్ర గౌడ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్ఎంపీ పి ఎం పి లు పడే ఇబ్బందులను గురించి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పి వెంకన్న ముఖ్యమంత్రి నీ కలిసి గత ప్రభుత్వం ఇచ్చిన జీవోను మరియు హైకోర్టులో మన ఆర్ఎంపి పి.ఎం.పి లకు అనుకూలంగా విజయం సాధించి దానిని అమలుపరచుటకు గత ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసిందని గుర్తు చేసి రాతపూర్వకంగ సంబంధించిన వివరాలను రాష్ట్ర ముఖ్యమంత్రి కి అందించారు ఆర్ఎంపి పిఎంపి సోదరీ సోదరులకు గుర్తింపు ఇచ్చే విధంగా కృషిచేసిన వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకన్న మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రికి దీనికి సంబంధించి సహకరించిన అందరి మంత్రులకు మరియు శాసనసభ్యులకు మేము రుణపడి ఉంటామని ఆర్ఎంపి పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ తిరుమలగిరి మండల అధ్యక్షుడు జలగం రామచంద్ర గౌడ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కార్యదర్శి నాగరాజుగౌడ్ ట్రెజరర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



# తాడువాయి గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమం

## మునగాల ఎంపీ ఓ భూపాల్ రెడ్డి

మునగాల జూలై 16 (ప్రజా జ్యోతి): మునగాల మండలంలోని తాడ్వాయి గ్రామంలో విష జ్వరాలు ప్రబలిస్తున్నందున గ్రామంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించామని మునగాల మండల ఎంపిఓ భూపాల్ రెడ్డి తెలిపారు. పరిశుద్ధ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని వీధులలో ట్రాక్టర్ స్ప్రే పంపుతో మురికి కాలువలలో దోమల మందు పిచికారి చేస్తూ, గ్రామంలోని మంచినీటి వాటర్ ట్యాంక్ ను క్లోరిడేషన్ చేయించడం జరిగింది. అదేవిధంగా గ్రామంలో ఎక్కడ పడితే అక్కడ పెరిగిన చెట్లను తొలగించి, నీటి నిల్వలు ఉన్నచోట ఆయిల్ బాల్స్ వాడుతూ బ్లీచింగ్ పౌడర్ ను చల్లడం జరిగింది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రేపాల ప్రాథమిక వైద్యాధికారి శ్రీశైలం, రేపాల జగన్నాథపురం, కొక్కిరేణి ,కలుకోవా, వెంకట్రాంపురం గ్రామాల కార్యదర్శులు, ఆయా గ్రామాల గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికి రుణమాఫీ అందజేయాలి

## మునగాల మండల టిడిపి అధ్యక్షులు గోపాలరావు



మునగాల జులై 16 ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణలోని రైతులందరికీ రెండు లక్షల రూపాయల లోపు రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీ ఎలాంటి షరతులు లేకుండా అందరికీ వర్తింపజేయాలి, అదేవిధంగా రేషన్ కార్డు, ఆధార్ కార్డు లాంటి, ప్రధానమంత్రి కిసాన్ యోజన లాంటి నిబంధనలను పెట్టి కొంతమందికి రుణమాఫీ చేయకుండా తప్పించుకోవడం సరైన విధానం కాదని, ఇది ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీకి విరుద్ధంగా ఉంది అని, వీరికి మాత్రమే రుణమాఫీ వస్తుందని నియమాలు పెడితే టిఆర్ఎస్ ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి తేడా ఏమీ ఉందని, నెరవేరని హామీలు ఇచ్చిన టిఆర్ఎస్ పార్టీకి ప్రజలు ఎలా బుద్ధి చెప్పారో కాంగ్రెస్ పార్టీకి కూడా ప్రజలు అలాగే బుద్ధి చెబుతారని, ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వంగా మారుతుందో లేక రైతు పక్షపాతి ప్రభుత్వం గా ఉంటుందో నిర్ణయించుకునే దిశగా పాలకులు ఆలోచన చేయాలనీ ,అదేవిధంగా రైతు భరోసాని కూడా వీలైనంత త్వరగా రైతులందరికీ అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలనీ ,లేకపోతే ప్రభుత్వంపై వ్యతిరేకత ప్రభావం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో చవి చూడవలసి ఉంటుందని విలేకరుల సమావేశంలో మునగాల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నాదెళ్ల గోపాలరావు తెలియజేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నిటిని వీలైనంత త్వరగా పూర్తిచేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.



# ఘనంగా గ్రామంలో అమ్మమాట - అంగన్వాడి బాట

చిలుకూరు జూలై 16 (ప్రజా జ్యోతి) : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అమ్మమాట- అంగన్వాడి బాట అనే కార్యక్రమాన్ని మంగళవారం చిలుకూరు మండలంలో అంగన్వాడి కేంద్రం-4 లో ఘనంగా నిర్వహించారు. సూపర్వైజర్ సునీత మాట్లాడుతూ రెండున్నర ఏళ్ల వయసున్న చిన్నారులను అంగన్వాడి కేంద్రంలో వారి పేర్లను నమోదు చేయాలని తెలిపారు . అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి, చిలుకూరు ఎంపిడిఓ కందల గిరిబాబు గారు, అంగన్వాడి సూపర్వైజర్, పంచాయతీ కార్యదర్శి, అంగన్వాడీ టీచర్స్, ఆశ వర్కర్లు గ్రామ పంచాయతీ ఎన్నికలు కలెక్టర్ గారు పాల్గొన్నారు.

# పిడిఎస్ బియ్యం కేసులో వ్యక్తి రిమాండ్

కోదాడ టౌన్ జూలై 16 ( ప్రజా జ్యోతి): ఇటీవల రూరల్ పోలీస్ స్టేషన్లో నమోదు అయిన పిడిఎస్ బియ్యం కేసులో మరో వ్యక్తిని పట్టుబడి చేసి రిమాండ్ క పంపిన సంఘటన మంగళవారం పట్టణంలో చోటుచేసుకుంది .పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. ఈనెల 7వ తేదీన మండల పరిధిలోని కాపుగల్లు గ్రామ శివారులో టీవీఎస్ ఎక్సెల్ మోటార్ సైకల్ పై తరలిస్తున్న పిడిఎస్ బియ్యం ను పోలీసులు పట్టుకొని విషయంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా అట్టి కేసులో వత్సవాయి మండలం, లింగాల గ్రామానికి చెందిన పసుపు నరసింహారావు అతని రేకుల షెడ్డులో640 పిడిఎస్ బియ్యం బస్తాలను స్వాధీన పరచుకోవడం జరిగింది. నేరస్థులైన బానోతు సాంబశివరావు , కావేటి కోటేశ్వరరావు లను ఈనెల 12వ తేదీన కోదాడ కోర్టులో రిమాండ్ చేయడం జరిగింది. ఆరోజు నుండి పరారీలో ఉన్న పసుపుల నరసింహారావు ను మంగళవారం ఉదయం చిమిర్యాల క్రాస్ రోడ్డు వద్ద పట్టుబడి చేసి కోర్టులో రిమాండ్ చేసినట్లు తెలిపారు.

# రోడ్ల వెంట పశువులను కట్టివేసి, చెత్తను వేస్తే కఠిన చర్యలు

## మునగాల గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి వి. ఆంజనేయులు



మునగాల జూలై 16 (ప్రజా జ్యోతి): మునగాల గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజలు రోడ్ల పక్కన గేదెలను కట్టివేసిన, చెత్త(పెండదిబ్బలు)ను వేసిన కఠిన చర్యలు తీసుకుంటామని మునగాల గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి, తాసిల్దార్ వి. ఆంజనేయులు తెలిపారు. వర్షాకాలం కావున పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోకపోవడం వలన జ్వరాలు వచ్చే అవకాశం ఉంది కావున ప్రజలందరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన అన్నారు. మండల కేంద్రంలో హైవే పక్కన సర్వీస్ రోడ్డు పక్కన పశు వులను కట్టేసి చెత్త వేసిన వారికి నోటీసులు అందజేసి ఆ చెత్తను తొలగించి బ్లీచింగ్ పౌడర్ ను గ్రామపంచాయతీ సిబ్బంది తో చెల్లించడం జరిగింది అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల ఎం.పి. ఓ. భూపాల్ రెడ్డి ,గ్రామ కార్యదర్శి , పోలీస్ సిబ్బంది మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.